## పేకాట రాయళ్ల అరెస్ట్ కేసు నమోదు

డి. హిరెహాళ్, జూన్ 30, (ప్రభాతవార్త)



పేకాటరాయుళ్లను ఘటనా స్థలంలో పట్టుకున్న ఎస్సై

ఘటనా స్థలంలో పేకాట రాయుళ్లను పట్టుకుని అరెస్టు చేసినట్లు ఎస్ఐ గురుప్రసాద్ రెడ్డి తెలిపారు. సోమవారం డి.హిరెహాళ్ మండలం హోసగుడ్డం గ్రామ శివారులో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకోవడం జరిగిందని ఎస్ఐ చెప్పారు. ఘటనా స్థలంలో 11 మంది పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 24,800 నగదు, 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు నిందితులను అరెస్టు చేయడం జరిగిందన్నారు. పేకాట రైడ్ నందు హెడ్ కానిస్టేబుల్ ధనుంజయ, శ్రీనివాసులు, కానిస్టేబుళ్లు రంగారెడ్డి, నాగరాజు, రామాంజనేయులు, కృష్ణా రెడ్డి పాల్గొన్నారని ఎస్సై తెలిపారు.

## గత నాలుగేళ్లు వైసీపీ పాలనలో కూడా అర్ధరూపాయి అభివృద్ధి జరగలేదు

### వార్డులో ప్రజలకు మొఖం చాటేస్తున్నాం కౌన్సిలర్లుగా ఉండి ప్రయోజనం ఏంటి

### రాజీనామా చేయడమే ఉత్తమం మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్లు ఆవేదన

రాయదుర్గం జూన్ 30 ప్రభాతవార్త



కౌన్సిల్ సమావేశ దృశ్యం

మున్సిపల్ కౌన్సిల్ ఏర్పాటయి దాదాపు 5 సంవత్సరాలు కావస్తున్న పట్టణంలో అభివృద్ధి అర్థ రూపాయి కూడా జరగలేదని వార్డుల్లో ప్రజలకు సమాధానం చెప్పలేక మొఖం చాటేస్తున్నామని కౌన్సిలర్ గా ఉండి ప్రయోజనమేమని రాజీనామా చేయడమే ఉత్తమమని పలువురు వైసిపి కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేస్తూ అధికారులతో వాదనకు దిగారు సోమవారం పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో మున్సిపల్ చైర్ పర్సన్ పోరాళ్ల శిల్ప అధ్యక్షతన కౌన్సెల్ సాధారణ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కౌన్సిలర్లు గోవిందరాజులు లావణ్య అజయ్ కుమార్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు కమిషనర్ దివాకర్ రెడ్డితో వాగ్ వివాదానికి దిగారు గత ఐదేళ్లుగా కౌన్సిల్ ఏర్పాటు నుండే ఇప్పటివరకు అభివృద్ధి కార్యక్రమాలు చైర్మన్ సిఫారసు చేసిన వార్డులకే కొంత జరిగిందని ఆరోపించారు మిగతా వార్డులకు పక్షపాతం వహించి చైర్మన్ నిధులు కేటాయించకపోవడం దారుణమని శ్రీనివాసరెడ్డి ఆరోపించారు వార్డుల్లో ప్రజలతో తలెత్తుకొని తిరగలేకపోతున్నామని కౌన్సిలర్ పదవికి రాజీనామా చేయడమే ఉత్తమమని వారు ఆవేదన వ్యక్తం చేశారు దీంతో పాటు ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు మంజూరు చేయించిన మూడు కోట్ల నిధులను కొన్ని వార్డులకే కేటాయించడం సబబు కాదని అన్ని వార్డులకు కేటాయించాలని వారు పట్టుపట్టారు దీంతో పాటు యోగేంద్ర కార్యక్రమానికి ప్రవేశపెట్టిన ఐదు లక్షల బిల్లును కూడా వాయిదా వేయాలని వారు తీర్మానించారు

## మొహర్రం వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

వజ్రకరూరు జూన్ 30 ప్రభాతవార్త

మొహరం వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మండల ప్రజలకు ఎస్ఐ నాగ స్వామి సూచించారు. మొహరం వేడుకలు ప్రారంభమైన సందర్భంగా గ్రామాలపై పోలీసు నిఘా ఉంటుందన్నారు. తప్పెట్ల విషయంలో కానీ మరి ఇదే విషయాలలో కానీ గ్రామంలో అల్లర్లు సృష్టిస్తే ఎటువంటివారినైనా ఉపేక్షించేది లేదన్నారు. వేడుకల నిర్వహణకు తప్పనిసరిగా అనుమతి పొందాలన్నారు.

## పౌర హక్కుల దినోత్సవ అవగాహన సదస్సు



తహశీల్దారు మాట్లాడుతున్న దృశ్యం

బెలుగుప్ప, జూన్ 30 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల పరిధిలో దుద్దేకుంట గ్రామంలో సోమవారం ఆర్డిటి స్కూల్‌లో తహశీల్దారు అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవంను నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ.. గ్రామంలో ఎస్సీ కాలనీలో మౌలిక వసతులు, సాంఘీక దురాచారాలు, కుల వివక్షత లాంటివి ఉన్నాయా లేదా అని తెలుసుకున్నారు. ప్రభుత్వం అందించే పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అందులో భాగంగా రాజ్యాంగం పౌర హక్కులు గురించి ఎస్సీ కాలనీ వారికి తెలియజేశారు. అనంతరం ఎంపిడిఓ లక్ష్మినారాయణ మాట్లాడుతూ.. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే మాకు తెలియజేయాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది శివ, ఏపిఓ మురళీకృష్ణ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన వారికి ఘన సన్మానం



సన్మానిస్తున్న దృశ్యం

బెలుగుప్ప, జూన్ 30 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం సూపర్ వైజర్ వసంత పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి కార్తిక్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో పదవీ విరమణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గోనబాయి, నగరాపురం, బి.యాలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఏఎన్ఎంగా, నర్సుగా పని చేసిందని, 2018లో ఏఎన్ఎం నుంచి ప్రమోషన్ పొందడంతో ఎంపిహెచ్ఏ సూపర్‌వైజర్‌గా ఆరు సంవత్సరాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేసిందని తెలిపారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన వసంతకు పూలమాలలు, శాలువాతో సత్కరించారు. ప్రభుత్వ ఉద్యోగి, ప్రజల వారదిగా పని చేసిందని కొనియాడారు. ప్రతి ఒక్కరికి పదవీ విరమణ ఉంటుందని డాక్టర్ కార్తిక్ కుమార్‌రెడ్డి తెలిపారు. ఆయురారోగ్యాలతో శేషజీవితాన్ని కొనసాగించాలని ప్రాథమిక సిబ్బంది ఆకాంక్షించారు. అనంతరం 25 సంవత్సరాలనుంచి పని చేసి ఈ రోజు పదవీ విరమణ పొందడం ఎంతో సంతోషంగా ఉందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈపిహెచ్ఏ విజయ్‌కుమార్, సూపర్‌వైజర్ వెంకటరమణ, నర్సులు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## జులై చివరిలోగా రేషన్ కార్డ్ ప్రక్రియ పూర్తి చేయండి

### జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్

పుట్టపర్తి(కలక్టరేట్), జూన్ 30, ప్రభాతవార్త



వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతున్న జెసి అభిషేక్ కుమార్

జులై నెల చివరిలోగా రేషన్ కార్డుల ప్రక్రియను పూర్తి చేయాలని శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో పి జి ఆర్ ఎస్, హౌసింగ్, పౌరసరఫరాలు, నీటి పన్ను తదితర అంశాలపై క్షేత్రస్థాయి అధికారులు ఆర్డీవోలు, పౌర సరఫరాల అధికారి, జిల్లా సర్వే అధికారి, తహశీల్దార్లు, సర్వేయర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ అధికారులందరూ పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలన్నిటికీ సరైన సమాధానం ఇవ్వాలని అన్నారు. అర్జీదారుడు తో స్వయంగా అధికారులు మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతు భరోసా, తల్లికి వందనం కార్యక్రమాలపై ప్రత్యేక శ్రద్ధ చూపి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎం ఎల్ ఎస్ గౌడన్లను తనిఖీ చేయాలని అన్నారు. పలు అంశాలపై తగు సూచనలు ఆదేశాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ డి సి నారాయణరెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చట్టపరిధిలో న్యాయం చేయండి జిల్లా ఎస్పీ వి.రత్న

పుట్టపర్తి, జూన్ 30, ప్రభాతవార్త




ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ వి.రత్న

ఎంతో నమ్మకంతో జిల్లా పోలీసు కార్యాలయం నందు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ( పి జి ఆర్ ఎస్)కు వచ్చిన పిటీషనర్లకు చట్ట పరిధిలో న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ఎస్పీ పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రజలతో ఎస్పీ ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు, డీఎస్పీ విజయ్ కుమార్, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

## అర్జీదారుల సమస్యలు ప్రతి ఒక్కటి పరిష్కరించాలి: ధర్మవరం ఆర్డీవో మహేష్.

ధర్మవరం, జూన్ 30(ప్రభాతవార్త)



పిర్యాదులు స్వీకరిస్తున్న ఆర్డీఓ మహేశ్.

ధర్మవరం రెవెన్యూ డివిజన్ లోని ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఇచ్చిన ప్రతి అర్జీని విచారించి తక్షణమే పరిష్కరించాలని ఆర్డీఓ మహేశ్ అధికారులను ఆదేశించారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయ సమావేశపు భవనంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఆర్డీఓ నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మవరం రెవిన్యూ డివిజన్ పరిదిలో ప్రజలు వారి సమస్యలపై ఆర్డీఓకు అర్జీలు ఇచ్చుకున్నారు. భూమి సర్వేకోసం ధర్మవరంలో 2, కనగానపల్లిలో 1, తాడిమర్రిలో 2, చెన్నేకొత్తపల్లిలో 1, ముదిగుబ్బలో 1, రామగిరిలో 1 మొత్తం 8 పిర్యాదులు వచ్చాయి. వీటిని ఆయా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిపరిష్కరించాలని ఆర్డీఓ సూచించారు. ఈ కార్యక్రమంలో అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

## మొహర్రం వేడుకల్లో జాగ్రత్తలు పాటించండి

### అధికారులకు సూచించిన ఆర్డీవో

ధర్మవరం,జూన్ 30(ప్రభాతవార్త)



అధికారులతో మాట్లాడుతున్న ఆర్డీఓ మహేశ్

మొహర్రం వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆర్డీఓ మహేశ్ పేర్కొన్నారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం మొహరం పండుగ ఉత్సవాల శాంతియుత నిర్వహణకు సంబంధించి పలు శాఖల సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ..మొహరంపండుగ సందర్భంగా తగిన భద్రతా చర్యలు, పారిశుద్య ఏర్పాట్లు, ఆరోగ్యసదుపాయాలు, తాగునీటి సరఫరా, రాత్రివేళ విద్యుత్వెలుగు, అత్యవసర సేవలు వంటి ఏర్పాట్లపై అన్నిశాఖల సమన్వయంతో ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ప్రతిశాఖ తన కార్యాచరణ పథకాన్ని సమీక్షించి సమయానికి సేవలు అందించాలన్నారు. ఊరేగింపు మార్గల్లో బలహీనమైన ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రెవిన్యూ, ఎంపీడీఓ, పోలీసుశాఖ, మఎన్సిపల్అధికారులు, వైద్యాధికారులు, రూరల్ వాటర్ సప్లై అధికారులు, విద్యుత్ శాఖ, ఫైర్ ఆపీసర్లు పాల్గొన్నారు.

## నూతన ఏడీఏ ఎస్.సత్యనారాయణకు ఆత్మీయ సన్మానం

### -ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణంలో మొక్కలు నాటిక ఏడీఏ

ఉరవకొండ, జూన్ 30 ప్రభాతవార్త



ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణంలో మోక్క నాటుతున్న దృశ్యం

వ్యవసాయంశాఖ ఉరవకొండ డివిజన్ నూతన సహాయ సంచాలకులుగా బాధ్యతలు చేపట్టిన ఎస్.సత్యనారాయణను జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్ సన్మానించారు. స్థానిక కార్యాలయంలో ఏడీఏను మార్యదపూర్వకంగా కలిసి శాలువాకప్పి పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆవరణంలో జై కిసాన్ ఫౌండేషన్ అధ్యక్షులు నాగమల్లి ఓబులేష్, కళాశాల అధ్యాపకులతో ఏడీఏ వివిధ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నాగమల్లి ఓబులేష్ మాట్లాడుతూ రైతులకు ఎప్పటికప్పుడు పంటల సాగులో సమగ్ర యాజమాన్య పద్ధతులను తెలియజేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమానికి అమలు చేస్తున్న పథకాల గూర్చి అవగాహన కల్పిస్తూ వ్యవసాయాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల అధ్యాపకులు ప్రభాకర్, రామాంజినేయులు, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విస్తృతస్థాయి సమావేశానికి కార్యకర్తలు తరలిరావాలి

గుత్తి, జూన్ 30 ప్రభాతవార్త



వైకాపా నాయకులు మాట్లాడుతున్న దృశ్యం

నియోజకవర్గం కేంద్రం గుంతకల్లులో మంగళవారం నిర్వహించనున్న వైసిపి విస్తృతస్థాయి సమావేశానికి పట్టణ గ్రామీణ పార్టీ కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలిరావాలని వైకాపా పార్టీ కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, మాజీ కన్వీనర్‌లు హుస్సేన్‌పీరా, గోవర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపిపి కోనా మురళీధర్ రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి ప్రవీణ్‌కుమార్‌లు పిలుపునిచ్చారు. స్థానిక ఆర్‌అండ్‌బి లో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. పార్టీ పరంగా చేపట్టనున్న కార్యక్రమాల నిమిత్తం రూపొందించే ప్రణాళికపై చర్చిస్తారని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షుడు రంగస్వామి, కౌన్సిలర్ నజీర్, నాగరాజు, విశ్వనాథరెడ్డి, అబ్దుల్, నాగరాజు, పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌సిపి సాంస్కృతిక విభాగం పట్టణ అధ్యక్షుడిగా చిన్నం ఎల్లప్ప

గుంతకల్లు, జూన్ 30 ప్రభాతవార్త



నైరుతిరెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్న చిన్నం ఎల్లప్ప, తదితరులు

వై ఎస్ ఆర్ సి పి సాంస్కృతిక విభాగం పట్టణ అధ్యక్షుడిగా చిన్నం ఎల్లప్ప ఎంపిక య్యారు. ఈ సందర్భంగా సోమవారం ఆ విభాగం నాయకులు వైసిపి జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డిని శాలువాలు, పూలమాలలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎల్లప్ప మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అబద్ధపు హామీలను సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రజలకు వివరిస్తామని పేర్కొన్నారు. తన ఎంపికకు సహకరించిన మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## తెగిన చెరువుకు మరమ్మతులు వెంటనే చేపట్టండి.

కనగానపల్లి జూన్ 30 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం నందు సోమవారం తాసిల్దార్ జీవి ప్రసాద్ కు సిపిఐ రైతు సంఘం నాయకులు వినతి పత్రం అందించారు. కనగానపల్లి గ్రామం నందుగల చెరువుకట్ట గత అకాల వర్షాల్లో వలన చెరువు కట్ట తెగిపోవడమైనది. దాదాపుగా 10 నెలలు కావస్తున్నా మరమ్మతులు ఇంతవరకు చేయలేదు. వర్షాకాలం ప్రారంభమైనందున వెంటనే చెరువుకట్టకు నిధులు విడుదల చేసి మరమ్మతులు ప్రారంభించాలని కోరారు. అదేవిధంగా మండలము నందు గల చెరువులు, కుంటలు గుర్తించి వాటిని కూడా మరమ్మతులు చేసి నీటిని నిలువ చేసేందుకు ప్రభుత్వం సహకరించాలని సిపిఐ మండల కమిటీ తరఫున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బెల్లం మహదేవ్, సిపిఐ మండల కార్యదర్శి మెండెం బాలరాజు, సిపిఐ సహాయ కార్యదర్శి బాల గొండ మల్లికార్జున, రైతు సంఘం గౌరవ అధ్యక్షుడు పసల నాగరాజు, రైతు పుం ద్యా కు నాగన్న మరియు రైతులు పాల్గొన్నారు.

## విద్యాశాఖకు సిఈ నరసింహులు అందించిన సేవలు మరువలేనివి

కొత్తచెరువు జూన్30 ప్రభాతవార్త.



సీనియర్ అసిస్టెంట్ సిఈ నరసింహులను సత్కరిస్తున్న దృశ్యం

సత్యసాయి జిల్లా ఇంటర్మీడియట్ డిఐఈఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ సిఈ నరసింహులు 42 సంవత్సరాలు సుదీర్ఘకాలం గా పని చేసి పదవి విరమణ పొందుతున్న ఆయన విద్యాశాఖకు అందించిన సేవలు మరవలేనిదని డిఐఈఓ సయ్యద్‌మోలా కొనియాడారు సోమవారం కొత్తచెరువు ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఇంటర్మీడియట్ విద్యాశాఖ కార్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పదవి విరమణ వీడ్కోలు సభ కార్యక్రమానికి కొత్తచెరువు ప్రిన్సిపాల్ జ్యోతిర్లత కదిరి ప్రిన్సిపల్ చంద్రమోళి అధికారులు విచ్చేశారు ఈ సందర్భంగా డిఐఈఓ మాట్లాడుతూ సీనియర్ అసిస్టెంట్ సీఈ నరసింహులు ఆయన విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసే విద్యాశాఖకు విశిష్టసేవలు అందించారు. ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వం ఉత్తమ అవార్డు ఎంపిక చేయడం జరిగింది.శ్రీ సత్య సాయి జిల్లా డిఐఈ ఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తూ పదవీ విరమణ పొందారు. పదవి విరమణ వీడ్కోలు సభ లో ఆయనకి పలువురు ప్రిన్సిపాల్లు, అధ్యాపకులు నాన్ టీచింగ్ స్టాఫ్ పూలమాలలు బొకేలు దుస్సాల్వాలుతో ఘనంగా సత్కరించారు. పదవి విరమణ అనంతరం కూడా అవసరమైన ఆయన సేవలు విద్యాశాఖ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు రిటైర్డ్ ఉద్యోగులు ప్రిన్సిపల్ అధ్యాపకులు రవీంద్రారెడ్డి అటెండర్ ఎర్రి స్వామితదితరులు పాల్గొన్నారు.

## జూలై 2న కాంట్రాక్ట్ మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కౌన్సిలింగ్.

### బ్లాగ్ స్పాట్ నందు తుది జాబితా పొందుపరచడమైనది

కొత్తచెరువు జూన్ 30 ప్రభాతవార్త.

శ్రీ సత్య సాయి జిల్లా సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ మరియు ఔట్ సోర్సింగ్ సిబ్బందికి జులై 2వతేదీ ఉదయం 10 గంటలకు బుక్కపట్నం సమగ్ర శిక్ష కార్యాలయం నందు కౌన్సిలింగ్ నిర్వహించబడునని జిల్లా విద్యాశాఖ అధికారి జి కృష్ణప్ప ఓ ప్రకటన లో తెలిపారు సమగ్ర శిక్ష, సత్య సాయి జిల్లా వారి పరిధిలో పని చేయుచున్న కాంట్రాక్ట్ మరియు ఔట్ సోర్సింగ్ సిబ్బందికి బదిలీ కోరు అభ్యర్థుల నుండి అభ్యంతరాలు స్వీకరించి వారి యొక్క తుది సీనియారిటీ లిస్టులను( blogspot) బ్లాగ్ స్పాట్ నందు జూన్ 30 న పొందుపరచడమైనది!. తుది సీనియారిటీ లిస్టు నందు ఉన్న అభ్యర్థులకు జూలై 2వ తేదీన ఉదయం 10.00 గంటలకు సమగ్ర శిక్ష కార్యాలయం, బుక్కపట్నం (పాత డైట్ కాలేజ్) నందు కౌన్సెలింగ్ నిర్వహించబడును. తుది సీనియారిటీ లిస్టు నందు ఉన్న అభ్యర్థులు వారు అప్పాయింట్మెంట్ ఆర్డర్లు మరియు తుది సీనియారిటీ లిస్టు నందు అదనపు పాయింట్లు పొందిన అభ్యర్థులు ఆ పాయింట్లకు సంబంధించి స్పౌస్, మెడికల్, శిబీ, డెత్, లెగల్ సెపరేటేడ్ సర్టిఫికేట్లు మొదలైన ధృవ పత్రాలు 02.07.2025 న సమర్పించవలసి ఉంటుందని డిఈఓ తెలిపారు.

## వివాహితపై హత్యాయత్నం..?

**ధర్మవరం, జూన్ 30 (ప్రభాతవార్త)** ధర్మవరం పట్టణంలోని గీతానగర్ కు చెందిన రమాదేవి అనే వివాహితపై ఆదివారం అర్ధరాత్రి హత్యాయత్నం జరిగింది. ఆదివారం రాత్రి 11 గంటల ప్రాంతంలో రమాదేవి మొదట ఫిట్స్ వచ్చాయని ధర్మవరం ప్రభుత్వాస్పత్రికి వచ్చింది. రమాదేవి తెలిపిన వివరాలు నమోదు చేసుకుని ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది ప్రథమ చికిత్స చేశారు.అయితే అక్కడ వైద్యులు ప్రథమ చికిత్స చేసి అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం ఆస్పత్రికి తరలించారు. అక్కడ సోమవారం ఆమె అనంతపురం ఆస్పత్రిలో హాస్పిటల్ లో వైద్యులకు, ప్రభుత్వ ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసులకు తనపై ఆదివారం రాత్రి హత్యాయత్నం జరిగిందని పోలీసులకు ఫిర్యాదు చేసింది. అయితే సంఘటన జరిగింది ధర్మవరం పట్టణంలో కాబట్టి ధర్మవరం పోలీసులు కేసు నమోదు చేయాల్సి ఉంటుంది.ఈ విషయంపై ధర్మవరం వన్ టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్ ను వివరణ కోరగా రమాదేవిపై హత్యాయత్నం జరిగిన విషయం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆమె కోలుకున్న తరువాత కానీ, లేదా ఆమెకు సంబంధించిన వారు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు వచ్చి పిర్యాదు చేస్తే కానీ సంఘటన జరిగినట్టు తెలియదన్నారు. బాధితురాలు గాని వారి కుటుంబ సభ్యులు గానీ ఫిర్యాదు చేస్తే విచారణ చేసి చర్యలు తీసుకుంటామన్నారు వన్ టౌన్ సిఐ నాగేంద్రప్రసాద్.

## పంచాయతీరాజ్‌ని బలహీన పరచాలని చూస్తే ప్రభుత్వానికి గుణపాఠం చెపుతాం

### - రాప్తాడు నియోజకవర్గ పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షులు మూలి లోక్ నాథ్ రెడ్డి.

### - సర్పంచుల పిల్లల మీద కూడా కక్ష సాధిస్తున్న కూటమి ప్రభుత్వం



కలెక్టరేట్ కు ర్యాలీగా వెళుతున్న వైఎస్ఆర్సిపి నాయకులు.

అనంతపురం రూరల్, జూన్ 30 ప్రభాతవార్త

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి అధినేత, వైస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైస్సార్సీపీ పంచాయత్ రాజ్ విభాగం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు కూటమి ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తుందని నేడు అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు వైఎస్ఆర్సిపి పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు యోగేంద్ర రెడ్డి, రాప్తాడు నియోజకవర్గ పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షులు మూలి లోక్ నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంకి ముఖ్య అతిధిగా వైస్సార్సీపీ పంచాయత్ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్రా రెడ్డి పాల్గొని ప్రసంగిస్తూ దేశంలోనే పంచాయత్ రాజ్ వ్యవస్థని ఇంత బలహీన పరచిన ప్రభుత్వాలు ఎక్కడ లేవని కూలీలకు చెందాల్సిన ఉపాధి హామీ నిధులని సైతం టీడీపీ నేతలు దోచుకుంటున్నారని, కేంద్రం విడుదల చేసిన 15 వ ఫైనాన్స్ నిధులని కూడా దారి మళ్ళించిన చరిత్ర ఈ కూటమి ప్రభుత్వానికి చెందుతుందని సర్పంచ్లని ప్రభుత్వ ఉద్యోగులుగా చూపి వారి పిల్లలకి చెందాల్సిన తల్లికి వందనం పథకంకి సంబంధించి డబ్బులని కూడా వాడుకొన్న ప్రభుత్వం ఈ కూటమి ప్రభుత్వమని తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పనులపై విచారణ జరిపించాలాని సర్పంచ్‌లకి తల్లికి వందనం పథకంను వెంటనే అమలు చేయాలని ఖాలిగా ఉన్న పంచాయతీ కార్యదర్శులకి తక్షణమే పోస్టు ఇచ్చి జీతాలు జమ చేయాలని తదితర డిమాండ్లని కలెక్టర్ వినోద్ దృష్టికి తీసుకెళ్లి విజ్ఞాపన పత్రాన్ని అందజే యశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు బసవ రాజు,బండి కిరణ్, సంయుక్త కార్యదర్శులు సీపీ రంగా రెడ్డి,సాదిక్ వలి నియోజకవర్గ అధ్యక్షులు మూలి లోకనాథ్ రెడ్డి,విజయ కుమార్,తిప్పే స్వామి,తిక్కస్వామి,భూతవి సుధాకర్, యోగేష్ రెడ్డి,చిన్న రంగా రెడ్డి, ఎంపీపీ వరలక్ష్మి ఈశ్వరయ్య,జడ్పీటీసీ జె.చంద్రకుమార్, రూరల్ మండల పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షులు ఆదినారాయణ రెడ్డి, రూరల్ మండల కన్వీనర్లు గోవిందరెడ్డి, పవన్ కుమార్, సర్పంచులు ఆంజనేయులు యాదవ్, కృష్ణయ్య, భాస్కర్ రెడ్డి, గురు ప్రసాద్, సావిత్రి శ్రీనివాసులు, మల్లెల పుష్పావతి లింగమయ్య, ఎంపీటీసీ లు సునీల్ దత్త రెడ్డి, సందీప్ యాదవ్,గౌస్, పెన్నో బిలేసు, సంజీవ రాయుడు, మహబూబ్ బీ, నాయకులు కుమెత్త చంద్రశేఖర్ రెడ్డి,రుద్రనంద యాదవ్, రవి కుమార్, ప్రసాద్ గౌడ్, రమేష్, అంజి యాదవ్, బండి పవన్, గోవిందా రెడ్డి, ఎర్రిస్వామి, అది నారాయణ,పలువురు వైస్సార్సీపీ పంచాయతీ విభాగం నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## వెంకటలక్ష్మమ్మతో కలసి పని చేయడం సంతోషంగా ఉంది

### - ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు.




వెంకటలక్ష్మమ్మను సన్మానిస్తున్న మండల అధికారులు.

అనంతపురం రూరల్,జూన్ 30 ప్రభాతవార్త

అనంతరూరల్ మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా తొమ్మిదినెలల పాటు పనిచేసిన వెంకటలక్ష్మమ్మతో పనిచేయడం ఎంతో సంతోషంగా ఉందని ఎంపీడీవో దివాకర్, డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు, పంచాయతీ కార్యదర్శులు,మండల స్థాయి అధికారులు, టీచర్స్ తెలిపారు. అనంత రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ సహాయకులుగా పనిచేస్తూన్న వెంకట లక్ష్మమ్మ సోమవారం పదవీ విరమణ చేయుచున్న సందర్భంగా పదవీ విరమణ వీడ్కోలు సభ ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ వరలక్ష్మి ఈశ్వరయ్య అధ్యక్షతన ఎంపీడీఓ దివాకర్ ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ మండలాల అధికారులు, వెంకట లక్ష్మమ్మ, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఎంపీడీవో, వివిధ మండలాల అధికారులు, కార్యదర్శులు మాట్లాడుతూ వెంకట లక్ష్మమ్మ ఎక్కడ పనిచేసిన కార్యాలయంలో ఉన్న అందరిని కలుపుకుని పనులకు ఎలాంటి ఆటంకం జరగకుండా విధులు నిర్వహించేదని, ఉమ్మడి జిల్లాలో అనేక మండలాల్లో ఆమె విధులను నిర్వర్తించడం జరిగిందని, ఆమె చేసిన సేవలు మరపురానివన్నారు. ఆమె ఈ శేష జీవితంలో కుటుంబ సభ్యులతో, ఆనందంగా సంతోషంగా ఆయురారోగ్యాలతో సాగాలని ఆ దేవున్ని కోరుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు సందీప్ యాదవ్, మహబూబ్ బీ సాధిక్, డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు,ఏవో శ్రీనివాసులు, సీనియర్ అసిస్టెంట్ శశికళ, పంచాయతీ కార్యదర్శులు అశోక్ బాబు, హిదయాతుల్లా, ప్రవీణ్ బాబు, బాబా ఫక్రుద్దీన్, మహమ్మద్ రఫీ, శ్రీధర్ రావు, సర్దార్ వలి, మల్లికార్జున, గోవిందరాజులు, పద్మావతి, హైమావతి, ప్రవీణ్ కుమార్, చరణ్ కుమార్, మహేందర్ రెడ్డి, బాలచంద్రారెడ్డి, వివిధ మండలాల అధికారులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటలక్ష్మమ్మను సన్మానించిన ఎంపీటీసీ

అనంతపురం రూరల్,జూన్ 30 ప్రభాతవార్త



వెంకటలక్ష్మమ్మను సన్మానిస్తున్న ఎంపీటీసీ మహబూబ్ బి సాదిక్.

అనంత రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ సహాయకులుగా పనిచేస్తున్న వెంకట లక్ష్మమ్మ సోమవారం పదవీ విరమణ చేయుచున్న సందర్భంగా పదవీ విరమణ వీడ్కోలు సభ ఎంపీడీఓ కార్యాలయం లో ఎంపీపీ వరలక్ష్మి ఈశ్వరయ్య అధ్యక్షతన ఎంపీడీఓ దివాకర్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రుద్రంపేట ఎంపీటీసీ మహబూబ్ బీ, ఎంఎస్ఎస్ సేవా సంస్థ అధ్యక్షులు సాదిక్ వలి హాజరయ్యాయి ఆమెను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకట లక్ష్మమ్మ ఎక్కడ పనిచేసిన కార్యాలయంలో ఉన్న అందరిని కలుపుకుని పనులకు ఎలాంటి ఆటంకం జరగకుండా విధులు నిర్వహించేదని, ఉమ్మడి జిల్లాలో అనేక మండలాల్లో ఆమె విధులను నిర్వర్తించడం జరిగిందని, ఆమె చేసిన సేవలు మరపురాని ఉన్నారు. ఆమె ఈ శేష జీవితంలో కుటుంబ సభ్యులతో, ఆనందంగా సంతోషంగా ఆయురారోగ్యాలతో జీవించాలని ఆ దేవున్ని కోరుకోవడంజరుగుతుందన్నారు.

06ATP27_06ATP27.qxd 30-06-2025 PM 10:35 Page 1



## యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉచిత నోట్ బుక్స్, విద్యాసామాగ్రి పంపిణీ...!



ఉచిత నోట్ బుక్స్, విద్యా సామాగ్రిని పంపిణీ చేస్తున్న దృశ్యం

రామగిరి, జూన్ 30 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్)రామగిరి మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం రోజున గంతిమర్రి పంచాయతీలోని గంతిమర్రి, కలికివాండ్లపల్లి పెనుబోలు ప్రభుత్వ పాఠశాలల్లో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలు, విద్యాసామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా, అధ్యక్షులు శెట్టిపి జయచంద్రా రెడ్డి హాజరై మాట్లాడుతూ.. రాష్ట్ర యుటిఎఫ్ శాఖ ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించడం అనే పిలుపును రామగిరి మండల శాఖ అందుకొని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు తోడ్పాటు ఇవ్వడం హర్షనీయమని, స్వర్గీయ శ్రీ సత్యనారాయణ దుర్భాకుల వారి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు శ్రీ వేదవ్యాస్ దుర్భాకుల సహాయం అందించడం అభినందనీయమని తెలిపారు. సుమారు 14 వేల 650 రూపాయల విలువగల పుస్తకాలు విద్యాసామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గంతి మర్రి పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ అక్కులప్ప, విద్యా కమిటీ వైస్ చైర్మన్ లక్ష్మీదేవి, గ్రామపెద్దలు బాలరాజు, నాగరాజు, మూర్తి, అనిల్, చంద్ర తదితరులతో పాటు రామగిరి మండలం యుటిఎఫ్ అధ్యక్షులు బాలగొండ్ల శివయ్య, మండల యూటీఎఫ్ నాయకులు గోపాల్ రెడ్డి, గడ్డం రామ్మోహన్, శివారెడ్డి ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల టిడిపి నూతన కమిటీ ఏర్పాటు



కమిటీని ఏర్పాటు చేస్తున్న నాయకులు

అగళి, జూన్ 30 ప్రభాతవార్త

ఇటీవల మండల కన్వీనర్‌తోపాటు ప్రధాన కార్యదర్శి క్లస్టర్ ఇన్‌చార్జ్, కో క్లస్టర్ పోస్టులను భర్తీ చేశారు. అందుకు అనుగుణంగా మండల కమిటీని సోమవారం కమ్మారు శివన్న కార్యాలయం వద్ద నిర్వహించారు. జడ్పిటిసి ఉమేష్తఓపాటు నూతనంగా ఎంపికైన క న్వీనర్ తిప్పేస్వామి, క్లస్టర్ ఇన్‌చార్జ్ శివకుమార్ తదితరులు కమిటీ ఏర్పాటులో బిజీ బిజీగా గడిపారు. మండల యూత్ అధ్యక్షులుగా నర్సాంబూది గోవిందరాజులు, మండల బిసి సెల్ అధ్యక్షులు దొక్కపల్లి నందకుమార్, మండల రైతు సంఘం అధ్యక్షులుగా అల్లికెర రామన్న, ఎస్సీ సెల్ అధ్యక్షులు హనుమపల్లి బూతరాజుతోపాటు, కార్యదర్శిలు, ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలు తదితర కమిటీని మొత్తాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆ సమాచారం అందాల్సి ఉంది. సంస్థాగతంగా మండల కమిటీని పూర్తి చేశారు. ఒక మైనార్టీ అధ్యక్ష పదవులను తాత్కాలికంగా పెండింగ్‌లో ఉంచారు. కార్యక్రమంలో క్లస్టర్ శివకుమార్, కన్వీనర్ తిప్పేస్వామి, ప్రధాన కార్యదర్శి విశ్వ, క్లస్టర్ కో కన్వీనర్ శివన్న, మాజీ కన్వీనర్‌కుమారస్వామి, మాజీ ఎంపిపి నరసింహన్న, బసవరాజు, నాయకులు మంజునాథ్, రాజ్‌గోపాల్, నాగోజప్ప, వీరేష్, క్రిష్ణప్ప, గురునాథ్, లింగరాజు, ఎస్సీ సెల్ అధ్యక్షులు బూతరాజు, రమేష్, షౌకతలి, జయరామ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు గ్లాసుల పద్ధతి వద్దు అందరికీ ఒకటే ముద్దు

అగళి, జూన్ 30 ప్రభాతవార్త



సివిల్స్‌డే కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్ఐ వీరేష్

రెండు గ్లాసుల పద్ధతి వద్దు అందరికీ ఒక్కటే ముద్దు అని ఎస్ఐ వీరేష్ అన్నారు. సివిల్స్‌డే కార్యక్రమాన్ని ఇరిగేపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచు లక్ష్మమ్మ లింగరాజు, అధ్యక్షత వహించారు. అంటరానితనం అవసరం లేదని, అందరిలో ప్రవహజంచేది ఒకటే రక్తం అని, మనుషులంతా ఒక్కటే అని మనమంతా కలిసి మెలసి జీవించాలని ఎస్ఐ వీరేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు నరేష్, సీనియర్ సహాయకులు గుర్రన్న, విఆర్ఓ వరలక్ష్మి, ఎస్సీ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## అన్ని దానాల కన్నా విద్యా దానమే శ్రేష్టం



సన్మానం చేస్తున్న దృశ్యం

అమరాపురం జూన్ 30 ప్రభాతవార్త.

మండల కేంద్రమైన అమరాపురం ఎంఆర్సి కార్యాలయం ఆవరణము నందు కోరేవు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బోయ బాబయ్య, కే.శివరం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి. లక్ష్మీనారాయణ, కాచి కుంట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అశ్వత్ నారాయణ ల పదవి విరమణ సన్మాన కార్యక్రమ సభను ఎంఈఓ 1 రాఘవయ్య, ఎంఈఓ 2 వెంకటరమణ నాయక్, రొల్ల ఎంఈఓ శ్రీధర్ ల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విధులు నిర్వహించే సమయంలో విద్యార్థులకు మంచి విద్యాబోధన చేసి వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లడమే ఉపాధ్యాయుడి యొక్క గురుతర బాధ్యత అని వక్తలు పిలుపునిచ్చారు. ముఖ్యంగా అన్ని దానాల కన్నా విద్యాదానమే శ్రేష్టమని పెద్దల నానుడిని ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు అలవర్చుకొని సమాజ హితం కోసం పాటుపడాలని ఎంఈఓ రాఘవయ్య మరియు సన్మాన గ్రహీతలు బోయ బాబయ్య. లక్ష్మీనారాయణ, అశ్వత్ నారాయణ లు పిలుపునిచ్చారు. గురువు యొక్క స్థానం అతి ముఖ్యమైనదని గురువు లేనిదే సమాజమునగడ సాధ్యం కాదన్నారు. అనంతరం సన్మాన గ్రహీతల బంధువులు మరియు ఉపాధ్యాయులు యుటిఎఫ్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఘనంగా సన్మానం చేశారు. పదవి విరమణ పొందుతున్న ఉపాధ్యాయులు ఉద్యోగంలో ఉన్నప్పుడు చేపట్టిన సేవల గురించి ఘనంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుమ్మన్న, శ్రీనివాస్ మూర్తి, ఎంజారప్ప, విశ్వేశ్వర, హనుమంతరాయ, శాంత కుమార్, రఘువీర్, మస్తాన్ బాబు, ప్రకాష్, సిద్దేశ్ , అనిల్ కుమార్, గంగాధర్, గీతా కుమారి,సురేష్, మహేష్, జయలక్ష్మి, నస్రిన్, ఎం ఆర్ సి కార్యాలయ కంప్యూటర్ ఆపరేటర్లు నరసింహమూర్తి, మంజునాథ్ పాల్గొన్నారు.

## ఖాళీగా ఉన్న ఆశా కార్యకర్త పోస్ట్ కు దరఖాస్తు చేసుకోండి..!

ధర్మవరం రూరల్ జూన్ 30 ప్రభాతవార్త



పోస్టు వివరాల తెలుస్తున్న ప్రాథమిక వైద్యాధికారి పుష్పలత

ధర్మవరం మండల పరిధిలోని దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఉన్న తుమ్మల గ్రామ పంచాయతీ పరిధిలో ని మల్లేనిపల్లి గ్రామం నందు ఖాళీగా ఉన్న ఆశా కార్యకర్త పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఫై రోజా బేగం ఓ ప్రకటన ద్వారా తెలిపినట్టు దర్శనమల ప్రాథమిక వైద్యాధికారి పుష్పలత తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అర్హులైన వారు జులై 4 వ తారీకు లోపు సంబంధిత అప్లికేషన్ పూర్తి చేసి రెండు సెట్లు దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందజేయాలన్నారు.

## హేమావతిలో పౌరహక్కులపై అవగాహన సదస్సు

అమరాపురం జూన్ 30 ప్రభాతవార్త.



మాట్లాడుతున్న తహసిల్దార్ దృశ్యం

మండల పరిది లోని హేమావతి గ్రామ ఎస్సీ కాలనీలో సోమవారం పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక సమావేశాన్ని అమరాపురం తహసిల్దార్ లక్ష్మీనరసింహం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు అమరాపురం ఎస్ఐ ఇషాక్ భాష, రెవెన్యూ ఇన్స్పెక్టర్ విన్సెంట్‌పాల్, గ్రామకార్యదర్శి నరేష్‌బాబు, గ్రామ రెవిన్యూఅధికారి సత్యవ్రత తదితరులు పాల్గొన్నారు. తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎస్సీకాలనీలోని ప్రజలకు రాజ్యాంగంపట్ల మరియు పౌరహక్కులపట్ల అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ఈకార్యక్రమాన్ని చేపట్టుతున్నట్లు ఆయన పేర్కొ న్నారు. ముఖ్యంగా కాలనీలోని మౌలిక వసతులు ,సాంఘిక దురాచారం నిర్మూలన మరియు కుల వివక్షత తరితర కార్యక్రమాలను రూపుమాపాలనే ఉద్దేశంతో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నా రు. ఎస్సై మాట్లాడుతూ గ్రామాల్లో శాంతిభద్రతలను పై ప్రజలకు అవగాహన అవసరమన్నారు. ఈ సందర్భంగా కాలోనిలోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలోని ప్రజలు పాల్గొన్నారు.

## అరుణాచలగిరి ప్రదక్షణకు ప్రత్యేక బస్సు..

ధర్మవరం రూరల్ జూన్ 30 ప్రభాతవార్త



భక్తులకు తెలియజేసిన డిపో మేనేజర్ సత్యనారాయణ

పౌర్ణమి సందర్భంగా పట్టణ గ్రామీణ ప్రాంతాల వారు అరుణాచల గిరి ప్రదక్షిణ చేసుకునేందుకు ధర్మవరం ఆర్టీసీ డిపో నుండి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు ఏర్పాటు చేసినట్లు మేనేజర్ సత్యనారాయణ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై నెల 9వ తారీఖు 6 గంటలకు బయలుదేరి కాణిపాకం, గోల్డెన్ టెంపుల్, దర్శించుకుని గిరి ప్రదక్షణ అరుణాచలేశ్వరుని దర్శనార్థం 10 తారీఖున తిరుగు ప్రయాణం ఉంటుందని ఆయన తెలిపారు. వెళ్లవలసిన భక్తాదులు ఆర్టీసీ బస్టాండ్ నందు ఏర్పాటుచేసిన ప్రత్యేక కౌంటర్ నందు రాను పోను చార్జీలు 1400 రూపాయలు చెల్లించి రిజర్వేషన్ చేసుకోవాలని మరిన్ని వివరాలకు ఈ క్రింద తెలుపబడిన సెల్ నెంబర్ కు9959225859 సంప్రదించాలన్నారు.

## పెండింగ్లో ఉన్న ఉపాధి హామీ కూలీల బిల్లులను చెల్లించండి...!

ధర్మవరం రూరల్ జూన్ 30 ప్రభాతవార్త



వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని మహాత్మా గాంధీ ఉపాధి హామీపథకం కింద పనిచేసిన పెండింగ్లో ఉన్న కూలీల వేతనాలు వెంటనే చెల్లించాలని సిపిఎం నాయకులు సోమవారం ఎంపీడీవో సాయి మనోహర్ కు వినతిపత్రం అందజేశా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలో పనిచేసిన పెండింగులోఉన్న కూలీలవేతనాలు వెంటనే చెల్లించాలని ఇతర ప్రాంతాలకు వలసపోతున్న జాబ్‌కార్డ్ మంజూరుచేసి పని కల్పించాలని కూలీలకు సరిపడే పరికరాల పనిముట్లు కు అయ్యే ఖర్చు వారి ఖాతాల్లోకి జమ చేయాలని ప్రస్తుతం మార్కెట్లో పెరుగుతున్న నిత్యవసర ధరలు దృష్టిలోఉంచుకొని ప్రస్తుతం 300 చెల్లిస్తున్న కూలి వేతనం నుండి 600కు పెంచాలని పనిదినములు 100దినముల నుండి 200 దినములకు పెంచాలని వారు డిమాండ్ పత్రాన్ని ఎంపీడీవో సాయిమనోహర్‌కు అందజే శారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు జంగాలపల్లి పెద్దన్న, మారుతి, ఆంజనేయులు, ఎస్ఎం భాష, తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా జిల్లా అధ్యక్షురాలు కలిసిన రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు

అమరాపురం జూన్ 30 ప్రభాతవార్త



వైకాపా జిల్లా అధ్యక్షురాలని కలిసిన దృశ్యం

శ్రీసత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు,మాజీ మంత్రివర్యులు ఉషా శ్రీ చరణ్ ని బెంగళూరు లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా వైస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షలు హాలుకూరు కాంతారాజు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా స్థానిక వైకాపా నాయకులు సర్పంచ్ నటరాజు,మంజు, చేతన్, దొడ్డెగౌడ, హాలుకూరు సురేష్, రంగనాథ్ అవికూనకుంట,హులికుంట రంగనాథ్ ,ఉల్లేకెరె పవన్, చిదానంద గౌడ కంబదపల్లి తదితరులు జిల్లా అధ్యక్షురాలి ని కలిసినారు.ఈ సందర్భంగా మడకశిర నియోజకవర్గంలోని పలు విషయాలపై చర్చిచడంతోపాటుపార్టీ బలోపేతం పై చర్చించడం జరిగిందని హాలుకూరు కాంతరాజు తెలిపారు.

## సుపరిపాలన తొలి అడుగు..

- శిక్షణ కార్యక్రమానికి హాజరు కండి

అగళి, జూన్ 30 ప్రభాతవార్త

1-7-2025వ తేది మంగళవారం ఉదయం 10:30 గంటలకు మడకశిర పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సుపరిపాలన తొలి అడుగు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జడ్పిటిసి ఉమేష్, మార్కెట్‌యార్డు డైరెక్టర్ శిల్పా కెంచు యాదవ్, ఎంఆర్ శివరాములు తెలిపారు. నూతనంగా ఎంపిక కాబడిన మార్కెట్‌యార్డు చైర్మన్, డైరెక్టర్లు, కన్వీనర్లు, జనరల్ సెక్రెటరీలు, బూత్ కన్వీనర్లు, కో కన్వీనర్లు, యూనిట్ క్లస్టర్, కో క్లస్టర్, కౌన్సిలర్లు, మాజీ ఎంపిపిలు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి హాజరవుతారని తెలిపారు.

## విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం రైతుల పాలిటి శాపం

### అందుబాటులో లేని విద్యుత్ ఏఈ, లైన్ మెన్లు

గుడిబండ జూన్ 30 ప్రభాతవార్త

మండల పరిధిలోని ముత్తుకూరు గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాలలో విద్యుత్ అధికారుల సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా రైతులు సాగు చేసిన పంటలను కాపాడుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలువురు రైతులు వాపోతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు సాగుచేసిన వ్యవసాయ పంటలకు పగటిపూట తొమ్మిది గంటలు విద్యుత్ సరఫరాను నిరంతరంగా సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని,స్థానికంగా పనిచేసే విద్యుత్తు అధికారులు సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా పంటలు నిట్టనిలువున ఎండిపోయే పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయం చేయాలంటేనే విపరీతమైన ఖర్చులు వస్తున్నాయని దీంతో పలువురు రైతులు వ్యవసాయం చేయాలంటే భయపడుతున్నారని అటువంటి సందర్భంలో విద్యుత్ అధికారులు,సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా పంటలు సాగు చేసేందుకు చాలామంది రైతులు వెనుకంజ వేస్తున్నారని,మండలంలోవిద్యుత్ సమస్యలను చెప్పుకుందామంటే అటు విద్యుత్ అధికారులు ఇటు విద్యుత్ సిబ్బంది కూడా అందుబాటులో లేకపోవడంతో రైతులు తమ సమస్యలను ఎవరికిచెప్పుకోవాలో అర్థం కాక తీవ్రంగా సతమతమవుతున్నారని,సకాలంలో విద్యుత్ సరఫరా చేసి పంటలను కాపాడాలని ఎన్నిసార్లు విద్యుత్తు కార్యాలయంలో ఫిర్యాదులు చేసిన పట్టించుకునే నాథుడే లేడని తెలిపారు. ప్రస్తుతం రాత్రి వేళల్లో 12 గంటల తర్వాత విద్యుత్ సరఫరా చేస్తున్నారని మళ్ళీ తెల్లవారుజామున నాలుగు గంటలకు నిలిపివేస్తున్నారని. అలాగే ఉదయం6 గంటల నుండి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా చేస్తున్నారని అయితే రాత్రి వేళల్లో 12 గంటల తర్వాత విద్యుత్ సరఫరా చేస్తుండడంతోరైతులు రాత్రి వేళల్లో ఎలుగుబంట్లు, చిరుతలు తో పాటు విషపురుగుల బెడద అధికమైందని దీంతో ఏ క్షణంలో ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని రైతులు రాత్రి వేళల్లో పొలంలోకి వెళ్లేందుకు భయపడుతున్నారని వారు తెలిపారు.అయినా కూడా సంబంధిత విద్యుత్ అధికారులు సిబ్బంది ఏ మాత్రం పట్టించుకోవడంలేదని పలు రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో పనిచేసే విద్యుత్ ఏఈ గుడిబండ విద్యుత్ కార్యాలయానికి ఎప్పుడు వస్తారో ఎప్పుడు పోతారో ఎవరికి తెలియడం లేదని ఇటువంటి పరిస్థితుల్లో తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదని పలువు రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ అధికారులు రైతులకు సకాలంలో అందుబాటులో ఉండి విద్యుత్తును రైతులుకు అవసరమైన వేళల్లో సరఫరా చేసి పంటలను కాపాడంతోపాటు రైతుల ప్రాణాలను రక్షించాల్సిన అవసరం విద్యుత్ అధికారులపై ఎంతైనా ఉందని వారు తెలిపారు.

## గుడిబండ తహశీల్దారుగా శ్రీధర్



తహశీల్దారు శ్రీధర్

గుడిబండ జూన్ 30 ప్రభాతవార్త

మండల తహశీల్దారుగా కె.శ్రీధర్ నియమితులయ్యారు.ఈ సందర్భంగా ఆయన సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ కార్యాలయానికి వచ్చే ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను సత్వరమే పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ క్రమంలో తహశీల్దారు శ్రీధర్ కు కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు.

## టీడీపీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలి.



15వ వార్డులో వార్డుకమిటీల ఎంపికను ప్రకటిస్తున్న టీడీపీ నాయకులు.

ధర్మవరం, జూన్ 30(ప్రభాతవార్త)

తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. సోమవారం నేసేపేటలో టీడీపీ మైనార్టీ జిల్లాప్రధానకార్యదర్శి నాగూర్ హుస్సేన్, చేనేత ప్రముఖుడు, టీడీపీ నాయకులు సంధారాఘవ, జింకాపురుషోత్తం, తలారి చంద్రమోహన్ బాబు, అశోక్ లు వార్డు కమిటిపై చర్చించి ఎంపికచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వార్డులో టీడీపీ ప్రభుత్వం చేపడుతున్న అభి వృద్ధికార్యక్రమాలు, సంక్షేమపథకాలపై ప్రజలకుతెలియజేయాలన్నారు. రాబోవు మున్సిపల్ ఎన్నికలలో టీడీపీని గెలిపించేలా అందరూ కృషిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పల్లెంక్రిష్ణ, సాగునీటిసంఘం అధ్యక్షుడు రేనాటి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు లేక కస్తూర్బా గాంధీ విద్యార్థినుల కష్టాలు

- తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లిన మాల మహానాడు



తహసీల్దార్‌కి వినతి పత్రం అందజేస్తున్న మాల మహానాడు నాయకులు

విడపనకల్లు, జూన్ 30 ప్రభాతవార్త

మండలంలోని మాళాపురంలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయం విద్యార్థినులు గత 15 సంవత్సరాలుగా ప్రధాన రహదారి లేక పడుతున్న ఇబ్బందులపై మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు మొలక బాల రామాంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన తహసీల్దార్‌కు సోమవారం ఓ వినతి పత్రాన్ని సమర్పించారు. 2009లో నిర్మించిన ఈ కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ప్రస్తుతం 280 మంది విద్యార్థినులు విద్యను అభ్యసిస్తున్నారు. అయితే, పాఠశాలకు చేరుకునే ప్రధాన రహదారి 2009 నుండి నేటి వరకు మట్టి రోడ్డుగానే ఉండటం, వర్షాకాలంలో గుంతలతో నిండిపోయి విద్యార్థినులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రామాంజనేయులు తమ అర్జీలో పేర్కొన్నారు. వర్షాలు కురిసినప్పుడు ఈ దారిలో నడవడం చాలా కష్టంగా మారిందని, విద్యార్థినుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వెంటనే సీసీ రోడ్డు నిర్మించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కెంగురి ఎర్రిస్వామి, రాజు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థినుల సౌకర్యార్థం ప్రభుత్వం తక్షణమే స్పందించి సీసీ రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## రైల్లో నుండి కిందపడి వ్యక్తికి తీవ్రగాయాలు

గుత్తి, జూన్ 30 ప్రభాతవార్త

గుత్తి జిఆర్‌పి పరిధిలోని పాత కొత్తచెరువు రైల్వేస్టేషన్ సమీపంలో రైల్లో నుండి కిందపడి సుద్ధవరం అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ఒరిస్సా రాష్ట్రానికి చెందిన సుద్ధవరం అనే వ్యక్తి రైల్లో ప్రయాణిస్తూ రైలు బోగీలో డోర్ వద్ద నిలుచొని వుండగా పాత కొత్తచెరువు రైల్వేస్టేషన్ సమీపంలో ప్రమాదవశాత్తు రైల్లో నుండి కింద పడి తీవ్రంగా గాయపడ్డాడు. బాధితున్ని చికిత్స నిమిత్తం గుత్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మద్యం మత్తులో మోడల్ స్కూల్ విద్యార్థులు...!

విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన పాఠశాల కమిటీ సభ్యులు...!

విచారిస్తానని విద్యాశాఖ అధికారి హామీ...!

ధర్మవరం,జూన్30(ప్రభాతవార్త)



ధర్మవరం మోడల్ స్కూల్

పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోట్ల డబ్బులు వెచ్చించి ఎటువంటి అసౌకర్యాలు లేకుండా అన్ని మౌలిక వసతులు కల్పించి ఆదర్శ పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యార్థుల భవిష్యత్తుకు బాసటగా నిలుస్తున్నాయి.... అయితే కొందరు ఇంటర్ విద్యార్థులు చేస్తున్న కార్యకలాపాలు ఆదర్శ పాఠశాలలకు మచ్చ తెచ్చే విధంగా ఉన్నాయి. ఆదర్శ పాఠశాలలో ఆదర్శంగా ఉండాల్సిన సీనియర్ విద్యార్థులు వ్యసనాలకు బానిసలై తోటి విద్యార్థులను సైతం తప్పుదోవ పట్టిస్తున్నారనే ఆరోపణలు నిక్కచ్చిగా స్పష్టమవుతున్నాయి. ఆదర్శ పాఠశాలలో విద్యాబోధన సిబ్బంది, ఆదర్శ పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్య ధోరణితో విద్యార్థులు సంఘవిద్రోహక శక్తులుగా మరే అవకాశం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.తాజాగా ధర్మవరం పట్టణంలోని ఆదర్శ పాఠశాలలో కొందరు ఇంటర్ విద్యార్థుల అలవాట్లు కార్యకలాపాలతో విసిగిపోయిన పాఠశాల కమిటీ సభ్యులు మండల విద్యాశాఖ అధికారులకు సోమవారం ఫిర్యాదు చేశారు. గతంలో అనేకసార్లు పాఠశాల యాజమాన్యం దృష్టికి ఇలాంటి సంఘటనలు తెలియపరచినప్పటికీ పరిస్థితిలో మార్పు లేనందున విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేయాల్సి వచ్చిందని పాఠశాల కమిటీ సభ్యులు కొంతమంది తెలిపారు. ధర్మవరం పట్టణం లోని ఆదర్శ పాఠశాలతో పాటు ఇదే ప్రాంతంలో ఉన్న పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలతో పాటు, బీసీ హాస్టల్ లో ఉంటున్న విద్యార్థులు కూడా గంజాయి, మద్యానికి అలవాటు పడి క్లాసులు జరుగుతున్న సందర్భంలోనే కళాశాల గోడలెక్కి బయటకు దూకి స్థానికంగా ఆ ప్రాంతంలో ఉంటున్న కేఫుల్లోను, కళాశాల మైదానం ప్రాంతాల్లోనూ గంజాయి, మద్యం సేవిస్తూ కళాశాలలకు వెళ్లే విద్యార్థినిలను సైతం కామెంట్లు చేయడం ఆట పట్టించడం లాంటి కార్యక్రమాలు చేస్తున్నారని దీంతో విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు తెలియజేసి ఈ ఆకతాయిలను మందలించడం జరిగిందని, ఆ విద్యార్థులపై చర్యలు తీసుకోవాలని కళాశాలల యాజమాన్యాలకు తెలియజేసినప్పటికీ పరిస్థితిలో మార్పు రావడంలేదని విద్యార్థినిలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం కళాశాలల ప్రాంతాలలో పోలీసుల గస్తీ కూడా లేకపోవడంతో ఈ గంజాయి మద్యం సేవిస్తున్న విద్యార్థులకు అడ్డు అదుపు లేకుండా పోయిందని తోటి విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పోలీసులు ఆ ప్రాంతంలో గస్తీ నిర్వహించి ఈ గంజాయి,మద్యం వ్యసన పరుల ఆగడాలకు కళ్లెం వేస్తారని విద్యార్థులు కోరుకుంటున్నారు. ..విద్యార్థుల తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు చర్యలు తీసుకుంటాం: మండల విద్యాశాఖ అధికారి గోపాల్ నాయక్. .. పట్టణంలోని ఆదర్శ పాఠశాలలో ఇంటర్ విద్యార్థులు కొంతమంది మద్యం సేవించి కళాశాలకు వెళ్లకుండా బయట తిరుగుతూ తోటి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రుల ఫిర్యాదుతో తమకు తెలియ వచ్చిందని ఆదర్శ పాఠశాలను సందర్శించి విచారణ నిర్వహించి తగు చర్యలు తీసుకుంటామని అంతేకాకుండా పోలీసుల ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామని మండల విద్యాశాఖ అధికారి గోపాల్ నాయక్ తెలిపారు. ఇదే విషయంపై ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ రత్నాకరం పద్మ శ్రీ ని వివరణ కోరగా గతంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఎవరు తమ దృష్టికి తీసుకురాలేదని అలా ఎవరైనా తమ దృష్టికి తీసుకువస్తే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి చర్యలు తీసుకునే విధంగా ప్రయత్నిస్తామని అన్నారు.

## బీజేపీలో చేరిన అంబేద్కర్‌నగర్‌కు చెందిన 12 మంది

-కందువాలు కప్పి ఆహ్వానించిన జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్

ఉరవకొండ, జూన్ 30 ప్రభాతవార్త



పార్టీలో చేరిన వారికి కండువాలుకప్పి ఆహ్వానిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్



పార్టీలో చేరిన వారితో బీజేపీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, ఇతర నాయకులు

పట్టణంలోని అంబేద కర్ నగర్‌కు చెందిన 12 మంది బీజేపీలో చేరారు. పట్టణంలోని వీరశైవ కళ్యాణ మండపంలో సోమవారం మధ్యాన్నం జరిగిన కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ పార్టీలో చేరిన ప్రసాద్, మారుతి, మల్లేష్, ఆనంద్, సాయి మారుతి, బాలు, నరసింహులు, రఫీక్, సూరి, నరేష్, సాగర్, బాషాలకు పార్టీ కండువాలుకప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ నేతృత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం వరుసగా 3వ సారి అధికారంలోకి వచ్చిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమం కోరి ఎన్నో సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాదినేని లక్ష్మీనారాయణ, మండల అధ్యక్షులు ధనుంజయ ఆచారి, సీనియర్ నాయకులు వన్నప్ప, జెట్టి గోపాల్, శీనప్ప, హరి, ఆంజినేయులు, సౌభాగ్య, నిరంజన్‌శెట్టి, సిద్దప్ప తదితరులు పాల్గొన్నారు.

## పాలసముద్రం హైస్కూల్లో భౌతికశాస్త్రం టీచర్ పదవీవిరమణ

- పద్మావతి సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఇఓ గోపాల్

గోరంట్ల, జూన్ 30 ప్రభాతవార్త



ఉపాధ్యాయురాలును సన్మానిస్తున్న తోటి ఉపాధ్యాయులు

మండలంలోని పాలసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతికశాస్త్రం ఉపాధ్యాయురాలుగా సేవలందించిన పూజారి పద్మావతి పదవీవిరమణ సన్మానసభ కార్యక్రమాన్ని పాఠశాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు రామాంజులు అధ్యక్షతన పాఠశాల సిబ్బంది చక్కగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు రామాంజులు ఉపాధ్యాయ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప విద్యాశాఖ అధికారి పద్మప్రియ పదవీవిరమణ పొందిన పద్మావతిని సన్మానించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి గోపాల్, రిటైర్డ్ ఉప విద్యా శాఖ అధికారి రంగస్వామి, పాఠశాల రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఎం.ఫణికుమార్, పాఠశాల కమిటీ చైర్మన్ ఆంజనేయులు, సోమలింగారెడ్డి, బాలరాజు, పాఠశాల సిబ్బంది, కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఘనంగా నిర్వహించడం జరిగింది.

## ఎంపిడిఓ సేవలు శ్లాగనీయం

అగళి, జూన్ 30 ప్రభాతవార్త



ఎంపిడిఓను సన్మానిస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు

ఎంపిడిఓగా యాగవేంద్రనాథ్ సేవలు శ్లాగనీయమని కొనియాడదగినవని జడ్పిటిసి ఉమేష్ అభిప్రాయపడ్డారు. అగళి ఎంపిడిఓ కార్యాలయం సమావేశ



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పిటిసి

గదిలో పదవీ విరమణ కార్యక్రమంతోపాటు సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఒక సంవత్సరం పాటు అగళిలో ఎంపిడిఓగా సేవలు అందించారని, సౌమ్యుడిగా వివాద రహితుడిగా పేరు తెచ్చుకున్నారని, వారి శేష జీవితం సుఖ సంతోషాలతో ఉండాలని జడ్పిటిసి ఉమేష్, మార్కెట్‌యార్డు డైరెక్టర్లు శివరాములు, శిల్ప కెంచు యాద్ అన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ శివకుమార్, కన్వీనర్ తిప్పేస్వామి, ప్రధాన కార్యదర్శి విశ్వ, క్లస్టర్ కో కన్వీనర్ శివన్న, మాజీ కన్వీనర్‌కుమారస్వామి, మాజీ ఎంపిపి నరసింహన్న, బసవరాజు, నాయకులు మంజునాథ్, రాజ్‌గోపాల్, నాగోజప్ప, వీరేష్, క్రిష్ణప్ప, గురునాథ్, లింగరాజు, ఎస్సీ సెల్ అధ్యక్షులు బూతరాజు, రమేష్, షౌకతలి, జయరామ్, మల్లేష్, తహశీల్దారు సుబ్బారావు, ఏఓ పంచాయితీ కార్యదర్శిలు ఏపిఓ మంజునాథ్, టిఎలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మండల ఉపాధ్యక్షులు గాయత్రి హేమంత్, గిరీష్, మొత్తం మండలంలోని సచివాలయ ఉద్యోగులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## మండల తెలుగు యువత అధ్యక్షులు గోవిందరాజులు

అగళి, జూన్ 30 ప్రభాతవార్త



గోవిందరాజును అభినందిస్తున్న రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి

సంస్థాగతంగా తెలుగుదేశం పార్టీ నూతన కమిటీని సోమవారం ఎంపిక చేశారు. అందులో భాగంగా మండల తెలుగు యువత అధ్యక్షులు నర్సాంబూది గోవిందరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల తెలుగు యువత అధ్యక్షులుగాలెన్నికైన గోవిందరాజును రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి అభినందించారు. అదే విధంగా నూతనంగా ఎంపికైన మండల కమిటీ రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులుకు కృతజ్ఞతలు తెలిపారు. అందులో మండల కన్వీనర్ తిప్పేస్వామి, క్లస్టర్ ఇన్‌చార్జ్ శివకుమార్, ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్, కో కన్వీనర్ శివకుమార్, మార్కెట్ యార్డు డైరెక్టర్ శిల్పా కెంచు యాదవ్ తదితరులు ఉన్నారు.

## నేడు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం పై శిక్షణ

అమరాపురం జూన్ 30 ప్రభాతవార్త



టిడిపి నాయకుల దృశ్యం

మడకశిర నియోజకవర్గ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఇన్చార్జ్ గుండుమల తిప్పేస్వామిల ఆధ్వర్యంలో మంగళవారం సుపరిపాలన తొలి అడుగు అనే కార్యక్రమం పై శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు టిడిపి మండల కన్వీనర్ దేవగానపల్లి కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి ఎం నాగరాజులు తెలిపారు.మడకశిర పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగే ఈ శిక్షణ కార్యక్రమానికి నూతనంగా ఎన్నికైన మార్కెట్ యార్డ్ చైర్మన్ ,డైరెక్టర్లు, క్లస్టర్ కన్వీనర్ కో కన్వీనర్లు, జనరల్ సెక్రటరీలు, బూత్ కన్వీనర్లు,కో బూత్ కన్వీనర్లు, యూనిట్ కన్వీనర్లు, యూనిట్ కో కన్వీనర్లు, టీడీపీ జడ్పీటీసీ, మాజీ జెడ్పిటిసిలు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ జడ్పీటీసీలు,ఎంపీటీసీ మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, కుటుంబ సాధికార సారతులు, అన్నీ అనుబంధ సంఘాల నాయకులు టీడీపీ సీనియర్ నాయకులు జనసేన బిజెపి ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరై ఈ కార్యక్రమాన్ని విజవంతంచేయాలని కోరారు.

## జాతీయ రహదారిలో కారు ఢీకొని 20 గొర్రెలు మృతి

-గొర్రెలను మార్కెట్‌కు తరలిస్తుండగా బూదగవివద్ద ఘటన

ఉరవకొండ, జూన్ 30 ప్రభాతవార్త



కారు ఢీకొని మృతి చెందిన గొర్రెలు

మండల పరిధిలోని బూదగవి గ్రామం వద్ద అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలో సోమవారం తెల్లవారు జామున 4 గంటల ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గొర్రెల మందపై కారు దూసుకెళ్లడంతో 20 గొర్రెలు మృతి చెందగా మరో 3 గొర్రెలు గాయపడ్డాయి. బూదగవి గ్రామానికి చెందిన బసవరాజుతోపాటు మరో ఇద్దరు వ్యాపారులు ఇతర ప్రాంతంలో కొనగోలు చేసుకొని వచ్చిన గొర్రెలను ఉరవకొండలో జరిగే గొర్రెల మార్కెట్‌లో విక్రయించడానికిగాను తరలిస్తుండగా బళ్లారి వైపు నుండి వేగంగా వచ్చిన కొట్టాలపల్లి గ్రామానికి చెందినట్లు చెప్పబడుతున్న కారు వాటి పైనుండి దూసుకెళ్లింది. దీంతో 20 గొర్రెలు మృతి చెందగా మరో మూడు గొర్రెలు తీవ్రంగా గాయపడ్డాయి. దీంతో 2 లక్షల రూపాయలకుపైగా ఆస్తినష్టం సంబంధించింది. ఘటన జరిగిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించి ప్రమాదానికి కారణమైన కారును పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## మున్సిపల్ కార్మికుల వినూత్న నిరసన




కార్మికులు నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

గుత్తి, జూన్ 30 ప్రభాతవార్త

మున్సిపాలిటీలో విధులునిర్వహిస్తున్న తమ కనీససమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం పారిశుద్ధ్య మరియు ఇంజనీరింగ్ విభాగం కార్మికులు వినూత్నంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కార్యాలయం ఎదుట తమ కళ్ళకు నల్ల రిబ్బన్లు కట్టుకొని తమ నిరసన వ్యక్తంచేశారు. జిఒ నెంబర్ 36 ప్రకారం వేతనాలు ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజా, మురళి, రవిశంకర్, నరసింహులు, ఆదినారాయణ, రాజ్‌కుమార్, నక్క శేఖర్, సూర్యనారాయణ, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయండి

### వేణురెడ్డికి వైయస్ జగన్ ఆదేశం

హిందూపురం టౌన్ జూన్ 30 ప్రభాతవార్త



జగన్‌తో కలిసిన వేణు రెడ్డి

హిందూపురం నియోజకవర్గంలో గ్రామస్థాయి నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని ఆ పార్టీ ముఖ్య నాయకులు గుడ్డంపల్లి వేణు రెడ్డిని పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశించారు. సోమవారం సాయంత్రం బెంగళూరు విమానాశ్రయంలో వైయస్ జగన్ ను మర్యాదపూర్వకంగా వేణు రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ తక్షణ కర్తవ్యంగా పార్టీని గ్రామ, మండల స్థాయి కమిటీలతో పటిష్ఠం చేయాలని స్పష్టం చేశారు. నెల రోజుల్లోపు అన్ని విభాగాల కమిటీలను వేస్తామని వేణు రెడ్డి వివరించారు.

## గిరిజనులకు అసలు సిసలైన ఆస్తి చదువు ఒక్కటే..!

-బంజారా సంఘం జాతీయ నేత ఎస్.కె.కేశవనాయక్

ఉరవకొండ, జూన్ 30 ప్రభాతవార్త



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న బంజారా సంఘం జాతీయ నేత ఎస్.కె.కేశవనాయక్

గిరిజనులకు అసలు సిసలైన ఆస్తి చదువు ఒక్కటేనని బాగా చదువుకొని అభివృద్ధి చెందాలని బంజారా సంఘం జాతీయ నేత ఎస్.కె.కేశవనాయక్ విద్యార్థినులకు సూచించారు. సోమవారం ఆయన పట్టణంలోని గిరిజన బాలికల గురుకులాన్ని సందర్శించి ప్రిన్సిపాల్ అరుణాదేవితో మాట్లాడి అక్కడ గిరిజన విద్యార్థినులకు అందిస్తున్న చదువు, ఇతరత్రా సౌకర్యాలపై ఆరాతీసి విద్యార్థినులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎస్.కె.కేశవనాయక్ మాట్లాడుతూ ఏవేవో కారణాలు చెప్పి అనవసరంగా గ్రామాలకు వెళ్లి సమయం వృథా చేసుకోవద్దని విద్యార్థినులకు సూచించారు. విద్యార్థినుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఎప్పుడు పడితే అప్పుడు గురుకులానికి రాకుండా అధికారులు నిర్దేశించిన సమయంలో మాత్రమే వచ్చి పిల్లలతో మాట్లాలని సూచించారు. విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించి ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బంజారా సంఘం నాయకులు ఎస్.కె.సుబ్రమణ్యంనాయక్, ఎస్.ఎర్రిస్వామినాయక్, బంగి దుర్గ పాల్గొన్నారు.

## ఆర్డీటీ స్వచ్ఛంధ సంస్థను కాపాడుకుందాం..!

-సేవ్ ఆర్డీటీ పేరుతో ర్యాలీ, తహశీల్దార్‌కు వినతి



ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న ఆర్డీటీ పరిరక్షణ సమితి బాధ్యులు

ఉరవకొండ, జూన్ 30 ప్రభాతవార్త

పేదలు, అణగారిన వర్గాల అభ్యున్నతి నిరంతరం పాడుతున్న ఆర్డీటీ స్వచ్ఛంధ సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని వక్తలు పేర్కొన్నారు. సేవ్ ఆర్డీటీ పేరుతో ఆర్డీటీ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో



హాజరైన ప్రజలు

సోమవారం పట్టణంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో సమావేశం నిర్వహించారు. తొలుత ఆర్డీటీ వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన అనంతం బంజారా సంఘం జాతీయ నేత ఎస్.కె.కేశవనాయక్, పాలూర్తు ఆనంద్‌రాజు, మీనుగ గోపాల్ తదితరులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆర్డీటీ సంస్థకు ఎఫ్‌సీఆర్‌ఏను వెంటనే పునరుద్ధరించాలని కోరారు. ఆర్డీటీ సంస్థ పదుల సంవత్సరాలుగా నిస్వార్థ్యంగా చేస్తున్న సేవా కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని సంస్థ విదేశీ విరాళాలు సమకూర్చుకోవడానికి వీలు కల్పించాలన్నారు. అనంతరం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి ఎఫ్‌సీఆర్‌ఏ పునరుద్ధరించాలని మండల తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషాకు వినతిపత్రం అందించారు.

**ఆర్డీటీ పరిరక్షణ జేఏసీ కన్వీనర్‌గా లత్తవరం చంద్రశేఖర్:**

ఆర్డీటీ పరిరక్షణ ఉరవకొండ నియోజకవర్గ జేఏసీ కన్వీనర్‌గా లత్తవరం చంద్రశేఖర్, సీటీటీ కన్వీనర్‌గా చీకలగుర్కి మారెన్న, ఉపాధ్యక్షులుగా వై.విజయ్, ప్రధాన కార్యదర్శిగా వై.రమణ, కార్యదర్శిగా ఏసుదాసు, కోశాధికారిగా శ్రీరాములును ఎన్నుకున్నారు. ఉరవకొండ మండల అధ్యక్షులుగా లత్తవరం రాజునాయక్, వజ్రకరూరు మండల అధ్యక్షులుగా బీసీ ఓబులేష్, విడపనకల్లు మండల అధ్యక్షులుగా కొట్టాలపల్లి సుధాకర్, కూడేరు మండల అధ్యక్షులుగా సంజీవరాయుడులను ఎన్నుకున్నారు.

## అమ్మాయిలకు 18, అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండాకే పెళ్లి చేయాలి

-డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఎస్.మహమ్మద్ షఫీ

ఉరవకొండ, జూన్ 30 ప్రభాతవార్త




బాల్య వివాహాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అమ్మాయిలకు 18, అబ్బాయిలకు 21 సంవత్సరాలు వయసు నిండాకే పెళ్లి చేయాలని రాకెట్ల పీహెచ్‌సీ డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఎస్.మహమ్మద్ షఫీ సూచించారు. మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలో సోమవారం ప్రజలకు బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.మహమ్మద్ షఫీ మాట్లాడుతూ చిన్న వయసులో పెళ్లిళ్ల చేయడంవల్ల అనేక శారీరక, మానసిక, ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. బాల్య వివాహాలవల్ల పిల్లల చదువుతోపాటు కెరీర్ పాడై భవిష్యత్తు అంధకారమవుతుందన్నారు. నిర్దేశించిన లక్ష్యాలకు చేరుకోలేరని, టీనేజ్ ప్రెగ్నెన్సీలకు కారణమవుతుందన్నారు. తక్కువ బరువుగల పిల్లలు పుట్టడం, పుట్టాక అనారోగ్య సమస్యలతో మరణించడం జరుగుతుందన్నారు. ఎవరైనా తల్లిదండ్రులు బలవంతపు బాల్య వివాహానికి పాల్పడితే 1098 నెంబర్‌కి ఫోన్ చేసి సూచించారు. అనంతరం లింగ వివక్ష నిర్మూలన పీసీ పీఎన్‌డీటీ చట్టం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు శేఖర్, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## గురువులను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఎదగాలి...

భారతి ఓబిరెడ్డి సన్మానించిన మడకశిర పూర్వ విద్యార్థులు

మడకశిర టౌన్ జూన్ 30 ప్రభాతవార్త,



ఉపాధ్యాయులు భారతిని సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

గురువులను విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని ఎదగాలని పలువురు ఉపాధ్యాయులు పేర్కొన్నారు .పరిగి జడ్పీ హెచ్ ఎన్ స్కూల్ పాఠశాలలో పదవి విరమణ పొందిన భారతి ఓబిరెడ్డిని మడకశిర పూర్వ విద్యార్థుల ఘనంగా సన్మానించారు. సోమవారం ఆమె పదవి విరమణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మరకశిర ప్రాంతంలో భారతి మేడం పనిచేసినప్పుడు ఆమె శిష్యులు నేడు వివిధ ఉద్యోగాల్లో పనిచేస్తున్నారు వారు నేడు పదవీ విరమణ సందర్భంగా భారతి ఓబిరెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కృపా సత్యరాజ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడుతూ గురువులు ఆదర్శ మార్గంలో నడిస్తేనే విద్యార్థు లు ఆదరించి అభిమానిస్తారని పేర్కొన్నారు. నారాయణస్వామి అనే ఉపాధ్యాయుడు పద్య కవితతో ఆమె చేసిన సేవల్ని కొనియాడారు. ఆమె పని చేసిన సమయంలో నిబద్ధతతో సమయపాలన పాటించిందని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ రావు ఎంఈఓ లు లక్ష్మీదేవి శేషాచలం ప్రభాకర్ రెడ్డి వనజ సరస్వతి పాల్గొన్నారు అదేవిధంగా మడకశిర 1987వ1989 పూర్వ విద్యార్థులు సరోజ లక్ష్మి ,కమల , త్రిపురాంబ, రాధాకృష్ణ రామకృష్ణ రమణ ప్రసాద్ నాగేంద్ర తదితరులు భారతి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు,

## భూమికి పట్టాదారు పాసు పుస్తకం మంజూరు చేయండి

-తహశీల్దార్‌కు విన్నవించిన షేక్షానుపల్లికు చెందిన వితంతు మహిళ

ఉరవకొండ, జూన్ 30 ప్రభాతవార్త



తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా ముందు గోడు వెల్లబోసుకొంటున్న బాధిత వితంతు మహిళ ఉసేన్‌బీ

చనిపోయిన తన భర్త పేరు మీదున్న 7.59 ఎకరాల భూమిని తన పేరుపై పట్టాదారు పాసు పుస్తకం మంజూరు చేయాలం టూ మండల పరిధి లోని షేక్షానుపల్లి గ్రామానికి చెందిన వితంతు మహిళ ఉసేన్‌బీ తహశీల్దార్ ఎన్.మహబూబ్ బాషాకు విన్నవించింది. తన తండ్రితో పాటు ఎంఆర్‌పీఎస్ నాయకుడు ఎం.రాజుతోపాటు మండల తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఉసేన్‌బీ పలు ఆధారాలను తహశీల్దార్‌కు అందించి ఈ మేరకు వినతిపత్రం అందించారు. బాధిత మహిళ ఉసేన్‌బీ మాట్లాడుతూ తన భర్త గత 2013 ఆగస్టు 11వ తేదీన అనారోగ్యంతో మరణించాడని ఆయన పేరుతో మండల పరిధిలోని లత్తవరం గ్రామం సర్వే నంబర్ 205-1ఎలో 7.59 ఎకరాలు మెట్ట భూమి ఉందన్నారు. తనకు సంతానం లేదని భర్త మరణించినందున సదరు భూమిని తన పేరుమీద మార్చి పట్టాదారు పాసుపుస్తకం మంజూరు చేయాలని సంవత్సరాలుగా రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నానని అయినా తనకు పట్టాదారు పాసుపుస్తకం మంజూరు చేయలేదన్నారు. దీంతో కోర్టుకు కూడా ఆశ్రయించగా తనకు పట్టాదారు పాసుపుస్తకం మంజూరు చేయాలని తీర్పు 2023లో వచ్చినా అధికారులు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేసింది. జిల్లా కలెక్టర్ స్పందించి తనకు న్యాయం జరిగేలా చూడాలని ఉసేన్‌బీ విజ్ఞప్తి చేసింది.

## మహాత్మా డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళాకు విశేష స్పందన

-వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు 70 మంది ఎంపిక

ఉరవకొండ, జూన్ 30 ప్రభాతవార్త




ఉద్యోగ నియాయమ పత్రాన్ని అందుకొంటున్న అభ్యర్థిని

వట్టణంలోని మహాత్మా డిగ్రీ కళాశాలలో సోమవారం జరిగిన జాబ్ మేళాకు విశేష స్పందన కనిపించింది. ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ సీడప్ ఆధ్వర్యంలో జరిగిన జాబ్ మేళాలో వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు 70 మంది ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ ఎం.బసవరాజు తెలిపారు. జాబ్‌మేళాకు 140 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా ఎంఎల్ఎస్ కంపెనీలో 8 మంది, సుజలాన్ కంపెనీలో ఐదుగురు, అపోలో కంపెనీలో 12మంది, వరుణ్‌ఫెర్టిలైజర్స్‌లో ఏడుగురు, అమెజాన్‌కంపెనీలో 18 మంది, యంగ్ ఇండియా కంపెనీలో 10 మంది, టాటా కంపెనీలో ఐదు మంది, స్పందన కంపెనీలో 30 మంది, టాటా ఎలక్ట్రిషన్ కంపెనీలో ఆరుగురు, కియా కంపెనీలో ఒకరు ఎంపికయ్యారని వివరించారు. కొందరు అభ్యర్థులు రెండు మూడు కంపెనీల్లోనూ ఉద్యోగాలకు ఎంపికయ్యారన్నారు. ఎంపికైన వారికి ఆయా కంపెనీల ప్రతినిధులు నియామక పత్రాలను అందజేశారు.



ఉద్యోగ నియామక పత్రాలను అందుకున్న వారితో మహాత్మా డిగ్రీ కళాశాల అధికారులు, స్కిల్ డెవలప్‌మెంట్ సీడప్ అధికారులు

## వ్యాధులు ప్రబలకుండా చర్యలు

### -కమీషనర్ జబ్బార్‌మియా

గుత్తి, జూన్ 30 ప్రభాతవార్త

గుత్తి మున్సిపాలిటీ పరిధిలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా సచివాలయ కార్యదర్శులు, ఆశావర్కర్లు తగు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా ఆదేశించారు. సోమవారం ఆయన ఇంటింటా అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజలకు అతిసారవ్యాధి పట్ల నివారణ చర్యలను వివరించారు. అదేవిధంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహబూబ్‌బాషా, కార్యదర్శులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



ఓఆర్ఎస్ ప్యాకెట్లను కమీషనర్ అంద చేస్తున్న దృశ్యం

## సొంత నిధులతో కాంపౌండ్ గోడను కట్టించిన ఉపాధ్యాయులు

కనేకల్లు జూన్ 30 ప్రభాతవార్త

కనేకల్ మండల కేంద్రంలోని పాత మార్కెట్ దగ్గర గల కొండారెడ్డి పాఠశాల నందు పాఠశాల పక్కన ఉన్న పురాతన గోడ పడిపోయినది. దాదాపు 5 సంవత్సరాలు గడిచింది. ఈ గోడ గురించి ఎంతమందికి చెప్పినా ఎవరికి చెప్పిన చివరకు ఫలితం లేకుండా పోయింది, ఆ ప్రదేశంలో గోడలేనందున పాడుబడిన ఇంటిలో నుంచి పాములు తేళ్లు కొంతమంది యువకుల అల్లరి చిల్లరగా అక్కడ వెళ్ళి తిరుగుతుండేవారు. కానీ అన్ని రోజులు ఒకేలా ఉండవు కదా, పాత ఉపాధ్యాయులు అందరూ బదిలీపై వెళ్ళిపోగా కొత్త ఉపాధ్యాయులు హెడ్మాస్టర్ రంగనాథ్ మరియు సూర్యకాంత్ ఉపాధ్యాయులు ఈ పాఠశాల నందు విధులకు హాజరైన వెంటనే కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులు ఈ పడిపోయిన గోడ ఈగోడ పైన ప్రత్యేక శ్రద్ధ చూపించి వారి సొంత నిధులతో గోడను నిర్మించారు.చిన్న పిల్లలకు ఎటువంటి అపాయం లేకుండా తగిన జాగ్రత్తలు పాటించారు. ఈ గోడను తమ సొంత నిధులతో నిర్మించినందుకు గ్రామంలోని ప్రజలు అందరూ ఆ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

## 108 వాహనంలో ప్రసవం..తల్లీ బిడ్డ క్షేమం

మడకశిర టౌన్ జూన్ 30 ప్రభాతవార్త,



పండంటి ఆడబిడ్డలు చూపిస్తున్న ఈఎంటి మంజుళ

పురిటినొప్పులతో ఉన్న గర్భిణిని మహాలక్ష్మి అనే మహిళ మొదటి కాన్పు సిజరింగ్ అవడం ఆ మహిళకు రెండవ కాన్పుకు పురిటినొప్పులు రావడంతో ఎచ్ ఆర్ పాళ్యం గ్రామం నుండి కర్ణాటక ప్రాంతం పావగడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా, 108 వాహనంలోనే మార్గం మధ్యలోనే నార్మల్ గా పండంటి ఆడబిడ్డను ప్రసవించింది. 108 సిబ్బంది ఆమెకు ప్రసవం చేసి..తల్లీ, బిడ్డలను కాపాడారు.మడకశిర మండల పరిధిలోని ఆదివారం రాత్రి హెచ్‌ఆర్ పాళ్యం గ్రామానికి చెందిన మహాలక్ష్మి నిండుగర్భిణి. పురిటినొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు మడకశిర మండలం కు చెందిన 108 అంబులెన్స్‌కు ఫోన్ చేశారు. మడకశిర ప్రభుత్వాసుపత్రి నుండి 108 వాహనం పైలెట్ తిమ్మప్ప , ఈఎంటి మంజుళ అంబులెన్స్‌లో మహాలక్ష్మి ను కర్ణాటక ప్రాంతం పావగడకు తరలిస్తుండగా మార్గం మధ్యలోనే పురిటినొప్పులు ఎక్కువయ్యాయి. దీంతో అంబులెన్స్‌ను రోడ్డు పక్కన ఆపి ఆమెకు ఈఎంటి మంజుళ ప్రసవం చేశారు. తల్లీ, బిడ్డను కాపాడారు. మహాలక్ష్మి పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. కాగా, 108 సిబ్బందికి మహాలక్ష్మి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## అందరి సహకారంతోనే...అభివృద్ధి సాధ్యం: మున్సిపల్ కమిషనర్



కౌన్సిల్ సమావేశంలో అజెండాలోని అంశాలను చదువుతున్న దృశ్యం.

ధర్మవరం, జూన్ 30(ప్రభాతవార్త)

మున్సిపాలిటీని అందరం కలిసికట్టుగా అభివృద్ధి చేద్దామని మున్సిపల్ చైర్పర్సన్ కాచర్ల లక్ష్మీ పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయ సమావేశపు భవనంలో కౌన్సిల్ సమావేశాన్ని చైర్పర్సన్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్లు చందమూరి నారాయణరెడ్డి, పురుషోత్త రెడ్డి, జేసీబీరమణ, సాయిప్రసాద్ తదితరులు వారివారి వార్డుల్లోని సమస్యలను చైర్పర్సన్, కమిషనర్ ప్రమోద్ కుమార్ దృష్టికి తెచ్చారు. దీంతో సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రధానంగా వీదిలైట్లు, డ్రైనేజీ,సీసీరోడ్లు సమస్యలపై చర్చించారు. వార్డుల్లో అపరిశుభ్రత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కౌన్సిలర్లు తీసుకువచ్చిన సమస్యలపై సంబంధిత అధికారులు సమాధానాలు ఇచ్చారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ...మున్సిపాలిటీ అభివృద్ధికి అందరం కలిసికట్టుగాకృషిచేద్దామన్నారు. ఈ సమావేశంలో మేనేజర్ రాజేశ్వరిబాయి. టీపీఓ విజయ్ బాస్కర్, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్యామ్సున్, ఆర్ఎ శివ, డీఈ వీరేశ్,ఏఈ కళావతి తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంక్ ముందు పేరుకుపోయిన మురికినీరు ఇబ్బందులు పడుతున్న ప్రజలు

గుడిబండ జూన్ 30 ప్రభాతవార్త



బ్యాంకు ముందు పేరుకుపోయిన మురికినీరు

మండల పరిధిలోని మందలపల్లి గ్రామంలోని యూనియన్ బ్యాంక్ ముందు నెలల తరబడి మురికినీరు చెత్తాచెదారం పేరుకుపోవడంతో ఆ దుర్వాసనను,దోమల బెడదను భరించలేకపోతున్నామని బ్యాంకు ముందున్న మురుగునీరు చెత్తచెదారాన్ని వెంటనే తొలగించాలని గ్రామస్తులు, బ్యాంక్ వినియోగదారులు కోరుతున్నారు. యూనియన్ బ్యాంక్ పరిధిలోని సీసీగిరి,బైరేపల్లి, కొంకల్లు, ఎస్ రాయపురం,మద్దనకుంట ముత్తుకూరు తదితర గ్రామాల ప్రజలు రోజు వందలాదిమంది వివిధ పనుల నిమిత్తం యూనియన్ బ్యాంకు వస్తుంటారని అయితే బ్యాంక్ ముందు ఎండాకాలం,వర్షాకాలం అని తేడా లేకుండా మురుగునీరు చెత్తాచెదారం పేరుకుపోతుండడంతో ప్రజలువినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రస్తుతం వర్షాకాలం కావడంతో కొద్దిపాటి వర్షం వచ్చిన వర్షపు నీరు ఆ చెత్తాచెదారంలో చేరడంతో భరించలేని దుర్వాసన వస్తుందని, పారిశుద్యానికి ప్రాధాన్యత కల్పించాల్సిన అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనాసంబంధిత ప్రజాప్రతినిధులు అధికారులు వెంటనే స్పందించి మందలపల్లి లోని యూనియన్ బ్యాంక్ ముందున్న చెత్తాచెదారం మురుగునీటిని శుభ్రం చేసేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు వినియోగదారులు కోరుతున్నారు.

## వైకాపా చౌకబారు విమర్శలు - జనసేన

గుత్తి, జూన్ 30 ప్రభాతవార్త

నియోజకవర్గంలో వైసిపి నాయకులు తమ దిగజారుడు వ్యక్తిత్వంతో జనసేన నాయకుల పట్ల చౌకబారు విమర్శలు చేస్తున్నారని జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు పాటిల్ సురేష్, కార్యదర్శి బ్రహ్మయ్య, తదితరులు విమర్శించారు. స్థానిక ఆర్‌అండ్‌బిలో సోమవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తమ నేత పవన్‌కళ్యాణ్ ఆధ్వర్యంలో గ్రామీణాభివృద్ధి జరుగుతోందని, వైకాపా విధ్వంస పాలనకు చరమగీతం పాడామన్నారు. తమ నేత వాసగిరి మణికంఠ పట్ల వ్యక్తిగత విమర్శలు చేయడాన్ని వారు ఖండించారు. ఈ సమావేశంలో నాయకులు వెంకటపతినాయుడు, గోరంట్ల నాగయ్య, ఓబులేసు, మురళినాయక్, ఆముదాల రమేష్, రంగస్వామి, గోపాల్, రంగా, బాష, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జనసేన నాయకులు

